# ముస్లిం కమ్యూనిటీ హాల్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 14వ వార్డులోని న్యూ అర్బన్ కాలనీలో ముస్లిం కమ్యూనిటీ హాల్ కొరకు మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేములవాడ పట్టణ ముస్లిం మైనారిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నిబశెట్టి విజయ్, కౌన్సిలర్లు, వేములవాడ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సాబీర్, సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, కోఆప్షన్ మెంబర్ సర్వర్ అలీ షేక్, యూసుఫ్ షేక్ ఫిరోజ్, సయ్యద్ సాబీర్, మొహమ్మద్ షాహిద్ పిర్ మొహమ్మద్ షేక్ ఇర్ఫాన్, అతవుల్ రెహమాన్, సయ్యద్ యూనుస్, సయ్యద్ అన్వర్, సయ్యద్ షౌకత్ ల్, హాజీ భాష, మహమ్మద్ ఇబ్రహీం, పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## -హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్

హైదరాబాద్, ఆగష్టు 16 :భారత ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన న్యాయ సంహిత చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, న్యాయస్థానానికి వచ్చే సామాన్యులకు నమ్మకం కలిగించి సత్వర న్యాయసేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి సుజయ్ పాల్ అన్నారు. గురువారం కూకట్‌పల్లి కైత్లాపూర్‌లో నూతనంగా నిర్మించిన కూకట్‌పల్లి కోర్టు భవన సముదాయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే, న్యాయమూర్తులు సుజయ్ పాల్, సామ్‌కోసి, అభినంద్‌కుమార్ షావిలి, టి.వినోద్‌కుమార్, కె.లక్ష్మణ్, బి.విజయ్‌సేన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాలభాస్కర్ రావు హాజరై కూకట్‌పల్లి కోర్టు సముదాయ భవనాలను ప్రారంభించారు. కోర్టు ఆవరణలో మొక్కలను నాటి నీరు పోశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించాలని, న్యాయం కోసం వచ్చిన వారికి సత్వర సేవలందించాలన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుండి నడిపింది న్యాయవాదులేనని, నేడు సమాజంలో మంచి కోసం న్యాయవాదులు కృషి చేయాలన్నారు. కోర్టులో జడ్జిలతో పాటు న్యాయవాదులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని, న్యాయవాదులు కొత్త ఒరవడిని సృష్టించి సత్వర న్యాయ సేవలందించాలన్నారు.

కేసులను త్వరగా పరిష్కరించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లన్నారు. కూకట్‌పల్లి కోర్టులో పెండింగ్‌లో ఉన్న 43 వేల కేసులను పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. అద్దె భవనంలో ప్రారంభమైన కూకట్‌పల్లి కోర్టు నేడు అధునాతన భవనంలోకి మారడం సంతోషకరమన్నారు. కోర్టు ఆవరణలో ఎకోఫ్రెండ్లీ వాతావరణాన్ని కొనసాగించాలని, మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడాలన్నారు. 2006లో ప్రారంభమైన కూకట్‌పల్లి కోర్టు.. అద్దె భవనం నుంచి సొంత భవనానికి చేరిందని, ఐదు అంతస్తులతో నిర్మించిన భవనాల్లో 14 కోర్టులు.. 3వ అదనపు జిల్లా న్యాయస్థానం (మేడ్చల్), సీనియర్ సివిల్ కోర్టు( మేడ్చల్), మేజిస్ట్రేట్ కోర్టులు 3 (మేడ్చల్), 6వ అదనపు జిల్లా న్యాయస్థానం (రంగారెడ్డి), సీనియర్ సివిల్ కోర్టు (రంగారెడ్డి), మేజిస్ట్రేట్ కోర్టులు 4 (రంగారెడ్డి)తో పాటు పోక్సో, ఫ్యామిలీ కోర్టులు పనిచేస్తాయన్నారు. భవనంలో ఈ సేవ కేంద్రాలు, పోస్టాఫీస్, బ్యాంకులు, బార్ అసోసియేషన్ కార్యాలయం, క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ, పోలీస్, రెవెన్యూ, పలు విభాగాల అధికారులు, కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ద గోవర్ధన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేశ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# పద్మావతి అమ్మవారి ఆలయంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం.. స్వర్ణరథంపై ఊరేగింపు



తిరుపతి, ఆగష్టు 16 :తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే సహస్రనామార్చన, నిత్యార్చన, మూలవర్లకు, ఉత్సవర్లకు అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని బంగారుచీరతో అలంకరించారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కలశస్థాపన, అమ్మవారి ఆరాధన, అంగపూజ, లక్ష్మి సహస్రనామార్చన, అష్టోత్తర శత నామావళి నిర్వహించారు.

రోజా, చామంతి, మల్లె, సంపంగి, తులసి, పన్నీరు ఆకు, మరువము, తామరపూలు, వృక్షి వంటి సాంప్రదాయ పుష్పలతో అమ్మవారిని ఆరాధించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 9 గ్రంథు లతో(నూలు పోగు) అలంకరించారు. ఒక్కో గ్రంథిని ఒక్కో దేవతకు గుర్తుగా ఆరాధించారు. అనంతరం 12 రకాల నైవేద్యాలను అమ్మవారికి సమర్పించారు.

రాత్రి అమ్మవారిని స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించి భక్తులలకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా టీటీడీ ఈవో జె.శ్యామల రావు , చంద్రగిరి ఎం.ఎల్.ఏ పులివర్తి నాని , జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, భక్తులు పాల్గొన్నారు.

భక్తులను విశేషంగా ఆకట్టుకున్న వ్రత మండపంటిటిడి ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో ఆస్థాన మండపంలో ఏర్పాటు చేసిన వ్రత మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 15 మంది సిబ్బంది, పైనాపిల్, మొక్కజొన్న వంటి ఫలాలు, 2 టన్నుల సంప్రదాయ పుష్పాలు, పది రకాల 20 వేల కట్ ఫ్లవర్స్ తో మూడు రోజుల పాటు శ్రమించి అమ్మవారి ఆలయం, ఆస్థానమండపం, వ్రత మండపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ద్రాక్ష, బత్తాయి, వివిధ సంప్రదాయ పుష్పాలతో వ్రత మండపాన్ని రూపొందించారు.

# ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉండి అవినీతి ప్రాజెక్టులు కట్టిన హరీష్ రావు

**- కేటీఆర్,హరీష్ రావు లు ఫ్రస్టేషన్ లో అర్థం పర్థం లేని మాటలు**

**-ఫాంహౌస్ లో కూర్చొని కొత్త వేషంలో ప్రజలను ఎలా మోసం చేయాలని ఆలోచిస్తున్న కేసిఆర్**

**-రికార్డింగ్ డాన్స్ లు తెలంగాణ సంస్కృతి కాదు..**

**- కేటీఆర్కేటీఆర్,హరీష్ రావు లు సిరిసిల్ల,సిద్దిపేట లో కాకుండా బయటకు వచ్చి పోటీ చేయాలి**

**-మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్ ఆగష్టు 16 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కేటీఆర్,హరీష్ రావు లు ఫ్రస్టేషన్ లో అర్థం పర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని,కేసిఆర్ ఫాం హౌస్ లో కూర్చొని కొత్త వేషంలో ప్రజలను ఎలా మోసం చేయాలని ఆలోచిస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.శుక్రవారం గాంధీభవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ హరీష్ రావు, కేటీఆర్ లు బరితెగించి కాంగ్రెస్ ఏ మంచి పని చేసిన.. విషం చిమ్ముతున్నారని విమర్శించారు. దీనిని బట్టి కేటీఆర్,హరీష్ రావు లు ఫ్రస్టేషన్ లో ఉన్నట్లు అర్థం అవుతుందన్నారు.హరీష్ రావు దేవుడి పేరుతో దైవద్రోహం అని విమర్శిస్తున్నారు..8 నెలల్లోనే అనేక కార్యక్రమాలు చేస్తున్నాం.అపరిచితుడు సినిమాలో ఉండే శిక్షలు.. నరకంలో ఉండే శిక్షలు కేసిఆర్,కేటీఆర్,హరీష్ రావు,కవితలకు పడాలి.తెలంగాణ ప్రజల సొమ్ము ను దోచుకు తిన్న మీరు.. దేవుడి పేరు తీసుకోవడం విడ్డూరం.కేటీఆర్ మహిళల మీద అనుచిత వాఖ్యలు చేస్తున్నారు.. నీకు ఏం సంస్కారం నేర్పారు.కేటీఆర్ ఆంధ్రలో చదువుకుంటే.. ఆ సంస్కృతి అయిన రికార్డింగ్ డ్యాన్సులు వంటపట్టయా.రికార్డింగ్ డాన్స్ లు తెలంగాణ సంస్కృతి కాదు.. కేటీఆర్కేటీఆర్,హరీష్ రావు లు సిరిసిల్ల,సిద్దిపేట లో కాకుండా బయటకు వచ్చి పోటీ చేస్తే తెలుస్తుంది.హరీష్ రావు ఇరిగేషన్. శాఖ మంత్రిగా ఉండి అన్ని అవినీతి ప్రాజెక్ట లు కట్టారు.పదేళ్లలో తెలంగాణ లక్ష ముప్పైవేల కోట్ల అప్పులు రైప్మెంట్ చేయాలి.ఇంకా విమర్శలు చేస్తున్నారు అంటే..మీ ఒంట్లో సిగ్గు శరం లేదు.మీ విధ్వంసకర పాలన నుంచి.. తెలంగాణ విముక్తి అయ్యిం ది.తెలంగాణకు దిష్టి చుక్కలుగా కేటీఆర్,హరీష్ రావులు మిగిలిపోయారు.కాగ్నిజెంట్ శంకుస్థాపన ఎలా సాధ్యం అని కేటీఆర్ విమర్శిస్తున్నారు.మా ప్రభుత్వం చిత్తశుద్ధి చూసి పెట్టుబడులు కెట్టేందుకు.. శంకుస్థాపనలు చేశారు.మీరు కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారు అని తెలిసి వెనకడుగు వేశారు.మీ క్రిడిబులిటీ ఎంటి అనేది వాళ్లకు అర్థం అయ్యింది.రేవంత్ రెడ్డి సోదరులు పాలన చేస్తున్నారు అనడానికి సిగ్గు ఉండాలి.ఆయన సోదరులకు రాజ్యసభ ఇచ్చాడా.. కాంట్రాక్టులు ఇచ్చారా.. ఏం చేశారు.అలాంటి దగుల్బాజీ పనులు చేసింది మీరు.రేవంత్ రెడ్డి సోదరుడు బీజేపీ లో యువ మోర్చ గా పని చేశారు.. తిరుపతి రెడ్డి కూడా బీజేపీలో కీలకంగా గతంలో పని చేశారు.మీలాగా ప్యారాష్యూట్ వేసుకొని రాలేదు.దరిద్రం అయిన రాజకీయాలు ఎందుకు చేస్తున్నారు.. కాస్త ఓపిక పట్టండి..కాంగ్రెస్ తప్పిదాలు చేస్తే.. ఎండగట్టిండి.మీ రాజకీయ బొంద మీరే పెట్టుకుంటున్నారు.మీ ఎమ్మెల్యేలకు మీ మీదే నమ్మకం లేదు.హరీష్ రావు ప్రతిపక్ష నేత కుర్చీలో కూర్చోవాలి అని రోజు హంగామా చేస్తున్నారుముక్కు నేలకు రాసిన.. కల్వకుంట్ల కుటుంబం నీకు ఏ పదవి ఇవ్వదు హరీష్ రావు కష్టపడే నాయకుడు అనే కొంత పేరు ఉంది.. దానిని కాపాడుకుంటే రాజకీయ భవిష్యత్ ఉంటుంది.తెలంగాణ విధ్వాసానికి నువ్వు కూడా కారణం హరీష్ రావు.అందుకే కొంత కాలం సైలెంట్ గా ఉండి.. తప్పులు సరిదిద్దుకోమని సూచించారు.


# ముస్లిం కమ్యూనిటీ హాల్ కు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ





రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 16 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని 14వ వార్డులోని న్యూ అర్బన్ కాలనీలో ముస్లిం కమ్యూనిటీ హాల్ కొరకు మరియు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం భూమి పూజ చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముస్లిం కమ్యూనిటీ హాల్ కొరకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వేములవాడ పట్టణ ముస్లిం మైనారిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నిబశెట్టి విజయ్, కౌన్సిలర్లు, వేములవాడ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సాబీర్, సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, కోఆప్షన్ మెంబర్ సర్వర్ అలీ షేక్, యూసుఫ్ షేక్ ఫిరోజ్, సయ్యద్ సాబీర్, మొహమ్మద్ షాహిద్ పిర్ మొహమ్మద్ షేక్ ఇర్ఫాన్, అతవుల్ రెహమాన్, సయ్యద్ యూనుస్, సయ్యద్ అన్వర్, సయ్యద్ షౌకత్ ల్, హాజీ భాష, మహమ్మద్ ఇబ్రహీం, పాల్గొన్నారు.


# ఊరిని ముంచెత్తిన ఫిరంగి నాలా.. రంగనాథ్ సర్ జర చూడాలే..

హైదరాబాద్, ఆగష్టు 16 : రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలానికి ఫిరంగి నాలా శాపంలా మారింది.. ఈ కాలువ ద్వారా చెరువుల్లోకి చేరాల్సిన వరద నీరు దానికి అడ్డంగా నిర్మాణాలు చేపట్టడంతో గ్రామాలను ముంచెత్తుతోంది.. దీంతో ఉల్లోనీ ఇండ్లల్లోకి నీరు చేరి ఇబ్బందులు తప్పడం లేదని జన్వాడ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు..

రియల్టర్లు చేసిన దుర్మార్గపు పనులకు సామాన్య జనం ఇబ్బంది పడాల్సి వస్తోంది.. అయితే ఈ విషయంలో నాలాకు అడ్డంగా ఉన్న నిర్మాణాలను తొలగించాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి బిల్డర్లకు వంత పాడుతున్నారు. ఈ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ దృష్టి సారించాలని జనం కోరుతున్నారు.

ఇక.. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జన్వాడ గ్రామంలోని పలు కాలనీల్లోకి వర్షపు నీరు చేరుతోంది. అయితే, వర్షపు నీటితో పాటు ఫిరంగి నాలాలోని మురుగునీరు కూడా ఇళ్లలోకి చేరుతుందని గ్రామస్తులు వాపోతున్నారు.

ఈ పరిస్థితిపై ఆంధ్రప్రభ పలు కథనాలు ప్రచురించినా అధికారుల్లో కొంచం కూడా కదలిక లేదు.

ఫిరంగినాలా ప్రవాహానికి అక్కడి రియల్టర్లు అడ్డంకులు సృష్టించారని దీంతో ఫిరంగినాలాలోని మురుగు నీరు కాలనీల్లోకి ప్రవహిస్తోందని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా రియల్టర్లకు వారు వత్తాసు పలికి గ్రామానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఫిరంగినాలాలోని మురుగునీటితో కలిసి వరద నీరు ఇళ్లలోకి వచ్చి చేరిందని జన్వాడ గ్రామంలోని బాధిత కాలనీ వాసులు వాపోయారు.

ఫిరంగి నాలా ప్రవాహానికి అడ్డగా ఉన్న కల్వర్టులను తొలగించాలని గ్రామస్తులు అధికారులను వేడుకుంటున్నారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల శాఖ సంయుక్తంగా గ్రామంలో ఫిరంగినాలా సమస్యను పరిష్కరించాలని జన్వాడ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఏపీలో ఐపీఎస్ అధికారుల బదిలీ.. విజయవాడ డీసీపీగా కేఎం మహేశ్వర్ రాజు

అమరావతి, ఆగష్టు 16 :ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐపీఎస్ అధికారులు బదిలీ అయ్యారు. శుక్రవారం రాత్రి డీజీపీ ద్వారకా తిరుమల రావు బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. సత్య ఏసుబాబు డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా గరుడ్ సుమిత్ సునీల్‌ను, ఏపీఎస్పీ 16వ బెటాలియన్ కమాండెంట్‌గా కేవీ మురళీకృష్ణను, పార్వతీపురం ఎస్‌డీపీవోగా అంకిత మహావీర్ నియమించారు. విజయవాడ డీసీపీ గా కేఎం మహేశ్వర్ రాజు, గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్‌గా సునీల్ షరాన్, గుంతకల్లు ఎస్ఆర్‌పీగా రాహుల్ మీనా (రైల్వే పోలీసు), ఇంటెలిజెన్స్ ఎస్పీగా నచికేత్ విశ్వనాథ్, చింతూర్ ఏఎస్పీగా పంకజ్ కుమార్ మీనా, అనంతపురం ఎస్పీగా పి. జగదీశ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రెండు గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎనర్జీ ఫౌండేషన్ అంతర్జాతీయ అవార్డులను పొందిన లానెక్సెస్ ఇండియా




హైదరాబాద్, ఆగష్టు 16 : లానెక్సెన్ ఇండియా 2024 సంవత్సరానికి రెండు ప్రతిష్టాత్మక గ్లోబల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఎనర్జీ ఫౌండేషన్ గ్లోబల్ అవార్డ్స్ - ప్లాటినం విభాగంలో సేఫ్టీ అవార్డు మరియు సస్టెయినబుల్ వాటర్ మేనేజ్‌మెంట్ విభాగంలో వాటర్‌టెక్ అవార్డును గెలుచుకుంది. భద్రతా ప్రమాణాలు, సుస్థిర నీటి నిర్వహణ పద్ధతులలో శ్రేష్ఠత పట్ల మా నిబద్ధతకు ఈ ప్రశంసలు అందుకు నిదర్శనం. 26 జూలై 2024న న్యూఢిల్లీలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో లానెక్సెస్ ఇండియా తరపున పీటీఎస్‌ఈ – ఆక్యుపేషనల్ సేఫ్టీ, రెస్పాన్సిబుల్ కేర్ అండ్ ట్రేడ్ కంప్లయన్స్ సీనియర్ మేనేజర్ భరత్ మిసాలతో పాటు హోల్‌టైమ్ డైరెక్టర్, పీటీఎస్‌ఈ హెడ్ బలరామ్ ఖోట్ ఈ అవార్డులను అందుకున్నారు. రసాయన పరిశ్రమలో అత్యున్నత భద్రతా ప్రమాణాలను నిర్వహించడంలో లానెక్సెస్ ఇండియా అత్యుత్తమ విజయాలను జీఈఈఎఫ్ గ్లోబల్ సేఫ్టీ అవార్డు గుర్తిస్తుంది. ప్లాటినం కేటగిరీ విజయం సంస్థ ఉద్యోగులు, వాటాదారులందరికీ సురక్షితమైన పని వాతా వరణాన్ని కల్పించడానికి సంస్థకు గల అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది. ఆరోగ్య రక్షణ, వృత్తి ఉ ప్రక్రియ భద్రతపై లానెక్సెస్ గ్రూప్ అంతటా కఠిన ఆదేశాలను కలిగి ఉంది. ముందుగా ప్రమాదాలను గుర్తించడం, ప్రమాదాలను నివారించడానికి, సంఘటనల ను వేగంగా గుర్తించి వాటికి స్పందించడానికి రూపొందించిన చర్యలను అమలు చేయడంపై ఈ ఆదేశాలు ప్రధానంగా దృష్టి సారిస్తాయి. భద్రతా వ్యవస్థల ముఖ్య లక్షణాలలో ఆపరేటింగ్ ప్రొసీజర్ల రూపకల్పనలో ఉద్యోగుల చురుకైన ప్రమేయం, ఉద్యోగ భద్రత విశ్లేషణ, ప్రవర్తన ఆధారిత భద్రతా కార్యక్రమాలపై ఎక్కువ దృష్టి, పటిష్ఠ పని అనుమతి వ్యవస్థ, కాంట్రాక్టర్ నిర్వహణ వ్యవస్థలు, ఉద్యోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమాలు, పటిష్ఠ సాంకేతికతను అమలు చేయడం.

నియంత్రణ చర్యలు, అసురక్షిత పరిస్థితులు, అసురక్షిత చర్యలను నివేదించడంపై దృష్టిని పెంచడం, సంఘటన నిర్వహణ వ్యవస్థ, శిక్షణలు, ప్రభావ తనిఖీ వంటివి ఉంటాయి..సుస్థిర నీటి నిర్వహణ విభాగంలో గ్లోబల్ వాటర్‌టెక్ అవార్డు సుస్థిర నీటి నిర్వహణ పట్ల లానెక్సెస్ ఇండియా అనుసరించే వినూత్న విధానాన్ని ప్రముఖంగా చాటిచెబుతుంది. లానెక్సెస్ వ్యూహంలో నీరు ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఒక కెమికల్ సంస్థగా, ఈ సంస్థ తన సొంత నీటి వినియోగాన్ని ఆర్థిక వృద్ధి నుండి విడదీయడానికి తన బాధ్యతను నిర్వహిస్తుంది. స్పష్టమైన లక్ష్యాలను అనుసరిస్తుంది: ముఖ్యంగా నీటి కొరత ఉన్న ప్రదేశాలలో నిర్దిష్ట నీటి వినియోగాన్ని, స్థానిక నీటి వినియోగాన్ని తగ్గించడం చేస్తుంది. ఈ క్రమంలో, నీటి సేకరణ, పునరుత్పాదక నీటి సరఫరాల మధ్య సంబంధాన్ని (''నీటి ఒత్తిడి'') కచ్చితంగా కొలవడానికి లానెక్సెస్ సైట్‌లలో వాటర్ రిస్క్ విశ్లేషణ క్రమం తప్పకుండా నిర్వహించబడుతుంది

ఉదాహరణకు, నాగ్డా సైట్‌లో, ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ నుండి విడుదలయ్యేది యూనిట్, ఎవాపోరేటర్ ప్లాంట్‌లో శుద్ధి చేయబడుతుంది, తద్వారా సైట్ నుండి ఎటువంటి ద్రవ వ్యర్థాలు విడుదల చేయబడవు. ఉత్పత్తి ప్రక్రియల కోసం తిరిగి సేకరించిన నీరు మళ్లీ ఉపయోగించబడుతుంది. అలాగే, పొరుగునే ఉన్న కాలనీల నుండి వచ్చే సాధారణ మురుగునీటిని మురుగునీటి శుద్ధి కర్మాగారంలో శుద్ధి చేస్తారు. ఇలా శుద్ధి చేసిన నీటిలో కొంత భాగాన్ని మా ప్రక్రియలలో ఉపయోగిస్తారు. ఈ విజయంపై లానెక్సెస్ ఇండియా వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ నమితేష్ రాయ్ చౌదరి మాట్లాడుతూ, "జీఈఈఎఫ్ గ్లోబల్ అవార్డులను అందుకోవడం మాకు ఎంతో గౌరవప్రదం. మా సంస్థకు మాత్రమే కాకుండా మేం సేవలందిస్తున్న కమ్యూనిటీలకు కూడా ప్రయోజనం చేకూర్చే సుస్థిర పద్ధతులను ముందుకు తీసుకెళ్లడానికి మేం కట్టుబడి ఉన్నాం. ఈ గుర్తింపులు పరిశ్రమలో హద్దులు దాటి ముందుకు సాగడానికి మనల్ని ప్రేరేపిస్తాయి" అని అన్నారు.

గ్లోబల్ ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఫౌండేషన్ గ్లోబల్ అవార్డ్‌లు భద్రత, ఆరోగ్యం, భద్రతా నిర్వహణ, నీరు, మురుగునీరు మరియు సుస్థిర అభివృద్ధి వంటి అంశాలలో రాణిస్తున్న సంస్థలను గౌరవిస్తాయి. జ్యూరీలో ప్రభుత్వం, విద్యాసంస్థలు, పరిశ్రమలకు చెందిన ప్రముఖులు ఉన్నారు.

# తిరుపతిలో నూతన షోరూమ్ ప్రారంభించిన గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్



హైదరాబాద్, ఆగష్టు 16 :గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్, ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలో అగ్రగామి, ఈరోజు నగరంలో తన మొట్టమొదటి షోరూమ్ను ప్రారంభించడంతో ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుపతిలో తన ఉనికిని గుర్తించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ సంస్థకు ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, ఎందుకంటే ఇది ఆంధ్రప్రదేశ్ నడిబొడ్డుకు పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను తీసుకువస్తుంది, నగరం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంతో ఆధునిక సాంకేతికతను మిళితం చేస్తుంది. బ్యానర్పై నిర్వహిస్తున్న కొత్త షోరూమ్ తిరుపతిలోని రామతులసి కళ్యాణమండపం ఎదురుగా చింతలచేను వద్ద ఉంది. ఈ ప్రధాన ప్రదేశం స్థానిక నివాసితులకు ఏటా నగరాన్ని సందర్శించే మిలియన్ల మంది యాత్రికులకు సులభ యాక్సెస్ను అందిస్తుంది. ఈ అత్యాధునిక సదుపాయం గోదావరి ఎలక్ట్రిక్ వాహనాల గొప్ప అనుభవాన్ని అందించడానికి 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందించబడింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆధ్వర్యంలో ప్రారంభ వేడుక ఘనంగా జరిగింది.తిరుపతిలో కంపెనీ ప్రవేశం గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, శ్రీ హైదర్ ఖాన్,సి ఈ ఓ గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ ఇలా అన్నారు, "పవిత్ర నగరమైన తిరుపతికి మా వినూత్న పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము. తిరుపతిలోని మొదటి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ షోరూమ్గా, ఆర్ సి బైక్స్ తన వినియోగదారులకు ప్రత్యేకమైన ప్రతిపాదనను అందిస్తోంది. డీలర్షిప్ అధునాతన డయాగ్నస్టిక్ టూల్స్తో కూడిన అత్యాధునిక సేవా కేంద్రాన్ని కలిగి ఉంది. అధిక శిక్షణ పొందిన సాంకేతిక నైపుణ్యం కలిగిన సిబ్బందిని కలిగి ఉంది.

ఈ బృందంలో ఎలక్ట్రిక్ వాహనాలపై విస్తృత పరిజ్ఞానం ఉన్న కస్టమర్ సర్వీస్-ఓరియెంటెడ్ నిపుణులు ఉన్నారు, ఈ బృందం తిరుపతిలోని గోదావరి ఈ వి యజమానులు నిపుణుల మార్గదర్శకత్వం, అమ్మకాల తర్వాత మద్దతు మరియు ఉన్నతమైన యాజమాన్య అనుభవాన్ని పొందేలా చూస్తారు. ఆర్ సి బైక్స్ యజమాని కల్లూరి రఘురామ్ మాట్లాడుతూ, భాగస్వామ్యం కోసం తన విజన్ను పంచుకున్నారు: "తిరుపతికి ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకురావడానికి గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్తో భాగస్వామ్యం చేసుకున్నందుకు మేము సంతోషిస్తున్నాము. మా వాహనాలను చూడటానికి మా కస్టమర్లు అడుగుపెట్టిన క్షణం నుండి కొనుగోలు అనంతర మద్దతు వరకు వారికి ఒక గొప్ప అనుభవాన్ని అందించే విధంగా మా షోరూమ్ రూపొందించబడింది. మరియు మా అనుభవజ్ఞులైన సిబ్బందికి ఈ వి లపై లోతైన అవగాహన కస్టమర్ సంతృప్తి పట్ల మా అచంచలమైన నిబద్ధతతో, తిరుపతి పరిసర ప్రాంతాలలో ఎలక్ట్రిక్ వాహనాల విప్లవంలో అగ్రగామిగా ఉండాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ భాగస్వామ్యం తిరుపతి మరియు చుట్టుపక్కల ప్రాంతాలు పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణానికి గణనీయంగా దోహదపడటం ద్వారా మా నగరంలోని ఆటోమోటివ్ ల్యాండ్స్కేప్ను మారుస్తుందని మేము నమ్ముతున్నాము."షోరూమ్లో ఆకట్టుకునే గోదావరి ఎలక్ట్రిక్ వాహనాల శ్రేణి ఉంటుంది, ఇందులో ఎబ్లూ స్పిన్ వంటి మోడల్లు నగర ప్రయాణాలకు సరైనవి; ఎబ్లూ థ్రిల్, సాహస ప్రియుల కోసం రూపొందించబడింది; కుటుంబ-స్నేహపూర్వక ఎబ్లూ ఫియో; స్టైలిష్ ఎబ్లూ రోజీ; ఫ్లాగ్షిప్ మోడల్లు ఎబ్లూ రెయినో రెయినో డీ వి , ఇవి ప్రీమియం ఫీచర్లు మరియు విస్తరించిన పరిధిని అందిస్తాయి. ప్రతి మోడల్ ప్రదర్శనలో ఉంటుంది, కస్టమర్లు రవాణా భవిష్యత్తుతో సన్నిహితంగా వ్యక్తిగతంగా పొందడానికి అనుమతిస్తుంది. ప్రతి వాహనం యొక్క లక్షణాలు, పనితీరు పర్యావరణ ప్రయోజనాల గురించి వివరణాత్మక సమాచారాన్ని అందించడానికి శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉంటారు. తిరుపతిలో ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశం అంతటా పర్యావరణ అనుకూల రవాణా ఎంపికలను అభివృద్ధి చేయడంలో గోదావరి ఎలక్ట్రిక్ మోటార్స్ నిబద్ధత ద్వారా నిరూపించబడింది. మదనపల్లి, కాళహస్తి పీలేరులో భవిష్యత్తులో షోరూమ్లను ప్లాన్ చేయడంతో, ఈ ప్రాంతంలో అభివృద్ధి కోసం కంపెనీ ప్రతిష్టాత్మకమైన ప్రణాళికలను కలిగి ఉంది. డీలర్షిప్ల యొక్క బలమైన నెట్వర్క్ను నిర్మించడం ద్వారా, ఈ విస్తరణ వ్యూహం ఆంధ్రప్రదేశ్ జనాభాలో ఎక్కువ భాగానికి ఎలక్ట్రిక్ వాహనాల సౌలభ్యాన్ని పెంచాలని భావిస్తోంది.

# అర్ధవంతమైన చర్చకు వస్తే అందరికీ అవకాశం : స్పీకర్ అయ్యన్న

అమరావతి, ఆగష్టు 16 : సభా సంప్రదాయాలను, గౌరవాన్ని కాపాడుతూ అర్ధవంతమైన చర్చల్లో పాల్గొనేవారు ఏ పార్టీ వారికైనా అవకాశం ఇస్తామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు స్పష్టం చేసారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు సాయంత్రం కాణిపాకం వినాయక స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన విలేకరుల సమావేశంలో అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ

రాష్ట్రం అన్నిరంగాలలో ఉన్నత స్థితిలో ఉండేలా దీవించాలని భగవంతుని ప్రార్ధించానని తెలిపారు. ఎందరో ప్రాణత్యాగాల ఫలంగా 78 ఏళ్ల క్రితం దేశానికి లభించిన స్వతంత్రాన్ని గుర్తు చేసుకుంటూ అభివృద్ధి పథంలో సాగడమే నిజమైన నివాళి అన్నారు.

అసెంబ్లీ స్పీకర్ గా తాను అర్ధవంతమైన చర్చ జరగాలని కోరుకుంటానని అన్నారు. అందుకోసం అన్ని పార్టీలకు సభ్యులు సభలో చర్చల్లో పాల్గొని రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాడలన్నారు.

ఆ విషయంలో తాను మాట్లాడే అవకాశం ఇవ్వనని బయట వినవచ్చే ప్రచారాలను ఖండిస్తూ అందరికీ సమాన అవకాశాలు ఇస్తానని అన్నారు. కాకుంటే నా ఇష్టం వచ్చినట్టు మాట్లాడటాన్ని తాను అనుమతించలేనని స్పష్టం చేసారు.

సభా సంప్రదాయాలకు, గౌరవానికి భంగం కలిగించకుండా అర్ధవంతమైన చర్చలకు అవకాశం ఇస్తానన్నారు. రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసి రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపెందుకు అందరూ కలిసి కృషి చేయాలన్నారు.

రాష్ట్ర అభివృద్ధి లో భాగంగా టెంపుల్ టూరిజం పాత్ర ఎంతో ఉంటుందని, ఆ దిశలో కూడా ఎక్కువ కృషి జరగాలని అన్నారు. తిరుమల దేవాలయం వల్లనే తిరుపతి ప్రాంతం అభివృద్ధి చెందినట్టు కాణిపాకం దేవాలయం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలని ఆశిస్తూ ఉన్నట్టు చెప్పారు. ఆలయానికి చేరుకున్న అయ్యన్న పాత్రుడు కు పూతలపట్టు శాసనసభ్యుడు డాక్టర్ మురళీ మోహన్ తదితర అధికార అనధికార ప్రముఖులు ఘనంగా స్వాగతం పలికి స్వామి దర్శనం చేయించారు.


Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.